క్లుప్తంగా...

చర్లపల్లి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు



గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను మొదలు పెట్టారు. ఆదివారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పనులను ప్రారంభించి పరిశీలించారు. చెరువులో గుర్రపు డెక్క కారణంగా చేపల పెంపకానికి ఇబ్బందులు తలెత్తున్నాయన్న ముదిరాజ్ సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క తొలగింపు పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బాబు, కార్యదర్శి విజయ్, పాండు, వెంకటేష్, బాల్‌రాజు, జగన్, సంపత్, నవీరజ్‌తో పాటు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు బొడిగె ప్రభుగౌడ్, జౌండ్ల సత్తిరెడ్డి, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, హరినాథ్, ఎల్లయ్య, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు



వేముల మారయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: ఈఎస్ బోర్డ్ కమిటీ బోర్డు సభ్యులు, ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య జన్మదిన వేడుకలను నాచారం హెచ్‌ఎంటీ నగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్, ఆటో యూనియన్ కార్మికుల మధ్య కేక్ కట్ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌టీయూ అధ్యక్షుడు హమాలీ శ్రీను, బీఆర్‌ఎస్ నేతలు కాటేపల్లి రవీందర్‌రెడ్డి, కోరపాక అంజి, మధుసూదన్‌రెడ్డి, సాయికుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం



కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్: నాచారం హనుమాన్‌నగర్ కాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. ఆదివారం హనుమాన్‌నగర్ కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా ప్రారంభించేలా కృషి చేయాలని కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఆలస్యం అవుతోందన్నారు. కమ్యూనిటీహాల్‌లో బస్తీ దవాఖానా కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మురళి, శంకర్, సత్తార్, షరీఫ్, రామారావు, బాలమణి, రేణుక, నూర్జహాన్, జ్యోష్న, అశ్విన్, విజయ తదితరులు ఉన్నారు.

నాలా సమస్యను పరిష్కరిస్తాం



మల్కాజిగిరి: విష్ణుపురికాలనీలో నాలా సమస్య పరిష్కరిస్తామని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం కాలనీవాసులు, మేఘన అపార్ట్‌మెంట్స్ వాసులతో సమావేశం నిర్వహించారు. కాలనీలో నాలా పక్కనే అపార్ట్‌మెంట్ ఉండడంతో పెద్దవర్షం వచ్చినప్పుడు వరద సాఫీగా వెళ్లకుండా కొన్ని వీధులు ముంపునకు గురవుతున్నాయని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టినా తగిన ప్రణాళిక లేక ఉపయోగం లేకుండా పోయిందని వారు ఆయనకు తెలిపారు. అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న వారితో పాటు కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా నిపుణులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని, ఇరు వర్గాలు వివాదాలకు దూరంగా ఉండాలని సూచించామన్నారు. సమావేశంలో రామ్మోహన్‌రావు, హనుమాన్, దుర్గారామ్, దుర్గాప్రసాద్, మూర్తి, రఘు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటిలో దోమల మందు కొడుతున్న సిబ్బంది



డ్రోన్లతో దోమల మందు పిచికారీ



దోమల నివారణకు త్రిముఖ వ్యూహం

పీర్జాదిగూడలో దోమల నివారణపై ఫోకస్

- ప్రతి ఇంటికీ వెళ్తూ దోమల మందు స్ప్రే
- చెరువులు, కుంటల్లో డ్రోన్ల ద్వారా పిచికారీ
- 20 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా దోమలు
- 80 శాతం నివారించామంటున్న పాలకవర్గం

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో దోమల నివారణకు అధికారులు, పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి స్ప్రే మిషన్ల ద్వారా దోమల మందును పిచికారీ చేస్తున్నారు. చెరువులు, కుంటలు, నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో దోమల ఉత్పత్తిని పూర్తిగా నివారించి, అవి నాశనం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి డివిజన్‌కు ఒక మిషన్ కొనుగోలు చేసి తద్వారా సిబ్బందిచే దోమల నివారణకు పూర్తిస్థాయిలో నివారణ మార్గాలను అన్వేషిస్తున్నారు. దీంతో చాలా వరకు దోమల నివారణకు పూర్తిస్థాయి చర్యలు చేపట్టినట్లు అధికారులు, పాలకవర్గం వెల్లడిస్తున్నారు.

మూసీ పరివాహక ప్రాంతం..

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ చాలా వరకు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉంది. దీంతో వర్షాకాలం, వేసవి కాలం అనే తేడా లేకుండా నిత్యం దోమలు స్వైర విహారం చేస్తుంటాయి. ఇక్కడ ప్రజలు సాయంత్రం 6 గంటలు దాటితే తలుపులు మూసుకుని బయటకు రాలేని పరిస్థితి. గడిచిన 20 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో దోమల బెడద ఎక్కువగా ఉన్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అధికారులు, పాలకవర్గం వాటి నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



దోమల మందు కొడుతున్న మేయర్ వెంకట్‌రెడ్డి

త్రిముఖ వ్యూహంతో ముందుకు..

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని 26 డివిజన్లకు 26 స్ప్రే మిషన్లు కొనుగోలు చేసి, 26 మంది సిబ్బందిని కేటాయించారు. వారు నిత్యం ప్రతి వీధిలోని గడపగడపకూ వెళ్లి చీడ పురుగుల నివారణ మందులు కొడుతూ దోమలు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నారు. అంతేగాకుండా దోమల నివారణకు అధికారులు, పాలకవర్గం త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్తున్నారు. చెరువులు, కుంటలు, నీటి నిల్వలు ఉన్న చోట మొదటి దశలో డ్రోన్ల ద్వారా పిచికారీ చేసిన మందును కొడుతూ లార్వా దశను నాశనం చేస్తున్నారు. రెండో దశలో వీధుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు. రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త చెదారం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మూడో దశలో డోర్ టు డోర్ ఇన్‌స్టెంట్ మందును స్ప్రే మిషన్ ద్వారా ప్రతి ఇంట్లో, బయట ఆవరణంలో కొడుతున్నారు.

పూర్తిస్థాయిలో దోమల నివారణకు కృషి



నగర పాలక సంస్థ పరిధిలో దోమల నివారణకు అధికారులు, పాలకవర్గం పూర్తిస్థాయిలో కృషి చేస్తోంది. చెరువులు, కుంటల్లో ఉన్న గుర్రపు డెక్కను మూడు దశల్లో నాశనం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. నీటి నిల్వలు ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేస్తున్నాం. చెత్తా చెదారం వేసే ప్రాంతాలను గుర్తించి శానిటేషన్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. గత మూడు నెలల నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ దోమల బెడదను 80 శాతం నివారించగలిగాం. రానున్న వర్షాకాలంలో పూర్తిస్థాయిలో నివారించేందుకు అధికారులు, పాలకవర్గం ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

\- జక్క వెంకట్‌రెడ్డి, మేయర్ పీర్జాదిగూడ

రంగనాథ స్వామి సేవలో గవర్నర్

కుషాయిగూడ: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీలోని శ్రీగోదా తాయారు రంగనాథ స్వామి ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమె వెంట బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఆర్‌ఎస్ సీనియర్ నేత బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, బీజేపీ సీనియర్ నేత మురళీధర్‌రావు, ఆలయ చైర్మన్ జీవి ధనుంజయ్ తదితరులు ఉన్నారు.





ఆకట్టుకున్న భరతనాట్యం

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బెంగళూరు నుంచి వచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి శరణ్య కృష్ణన్ తన ప్రదర్శనలో భాగంగా పలు అంశాలు ప్రదర్శించి మెప్పించారు. అనంతరం కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు చంద్రలేఖ శిష్య బృందంచే నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను సత్కరించారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



హబ్సిగూడ: సీఎం ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడికి ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసంలో మాలకొండయ్యకు మంజూరైన రూ.60 వేల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గరిక సుధాకర్, జేసీబీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు

హబ్సిగూడ: గోపన్‌పల్లిలో బ్రాహ్మణ భవన్ సముదాయాన్ని బ్రాహ్మణ జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భాగ్యనగర అర్చక, పురోహిత సంఘం కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 31వ తేదీన గోపనపల్లిలో బ్రాహ్మణ భవన్ సముదాయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అన్ని జిల్లాల బ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసచార్యులు, మూల్లంపల్లి శివలింగేశ్వరశర్మ, ఆరుట్ల కరుణాకర చార్యులు, మండవ మధుసూదన్‌శర్మ, లక్ష్మణ చార్యులు, జగన్‌మోహన్ శర్మ, జయశంకర, జోషి రాఘవేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మేడిపల్లి: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఉప్పల్ రాఘవేంద్ర కాలనీకి చెందిన నాంపల్లి సాయికుమార్(25) ద్విచక్రవాహనంపై నారాపల్లి నుంచి ఉప్పల్ వెళ్తుండగా పీర్జాదిగూడ కమాన్ వద్దకు చేరుకోగానే ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతూ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. అతడి తలపై నుంచి లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న వరలక్ష్మీ

అల్వాల్: మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మహిళా కమిటీ అధ్యక్షురాలు మందుల వరలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి మత్రి లక్ష్మీ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం సమావేశం ఆదివారం మచ్చబొల్లారంలోని యాదవ సంఘం భవనంలో జరిగింది. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బల్లెం హరిత ముదిరాజ్‌ను మచ్చబొల్లారం డివిజన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులుగా నియమిస్తూ ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రావణ్, జిల్లా అధ్యక్షురాలు సంధ్య, అనురాధ, హరిత, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ప్రారంభోత్సవంలో మేయర్

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్‌లో మేయర్ సామల బుచ్చిరెడ్డి మేరా లైఫ్, మేరా స్వచ్ఛ షెహర్‌లో భాగంగా రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లింగ్(ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో నిరుపయోగం ఉండే ఏ వస్తువులైనా ఈ సెంటర్‌లో అందజేయాలన్నారు. వ్యర్థాలను తగ్గించడం, పునర్ వినియోగంలోకి తేవడం, పునరుత్పాదన చేయడం ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాన్‌పాల్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వినోద్, జవాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై ఇద్దరికి తీవ్ర గాయాలు

ఉప్పల్: గ్యాస్ లీకై మంటలు అంటుకుని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ రమేష్ వివరాల ప్రకారం.. జార్ఖండ్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు గులాబ్ సురి(30), శంకర్ సురి(24) మేడిపల్లి ప్రాంతానికి చెందిన సుధాకర్ వద్ద జేసీబీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో ఓ గదిలో నివాసం ఉంటున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న విషయాన్ని పసిగట్టిన స్థానికులు ఉదయం వారిని నిద్రలేపి అలర్ట్ చేశారు. కొద్దిసేపటి తర్వాత తలుపు తెరిచి ఉంచి గ్యాస్ స్టవ్ వెలిగించారు. అప్పటికే గదిలో గ్యాస్ ఉండటంతో ఒక్కసారిగా గది మొత్తం మంటలు వ్యాపించి వారు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో ఆదివారం శ్రీవారి కల్యాణం ఘనంగా జరిగింది. కల్యాణ మహోత్సవాన్ని ప్రధాన అర్చకుడు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు నిర్వహించారు. లోక కల్యాణార్థం ప్రతినెలా రెండో ఆదివారం కల్యాణం నిర్వహిస్తామని, గత ఆదివారం హనుమజ్జయంతి ఉండటంతో ఈ వారం నిర్వహించామని ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

పరామర్శ



మల్కాజిగిరి: మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ఆయన నివాసంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



అల్వాల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అల్వాల్ ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు అన్నారు. ఆదివారం లోతుకుంటలో మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆస శ్రీరాములు, మక్తాల రాములుగౌడ్, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్, శివకుమార్, ఉపేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, సంజీవ్‌కుమార్, జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న రాగిడి

రామంతాపూర్: మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రామంతాపూర్ ప్రధాన రహదారిపై గల రాజీవ్ గాంధీ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి కార్యకర్తలు, నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు వినోద్ ముదిరాజ్, రామంతాపూర్, హబ్సిగూడ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్, కాలేరు నవీన్, పలువురు నేతలు పాల్గొన్నారు.

నాచారంలో నివాళి...

మల్లాపూర్: రాజీవ్‌గాంధీ వర్ధంతిని నాచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీఎస్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మహేష్‌యాదవ్, షరీఫ్, నర్సింగ్‌రావు, భాషా, రైమాన్, సుజాత, మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో..

మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతిని మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి హాజరై నివాళులర్పించారు. మేడ్చల్ జిల్లా మాజీ ఓబీసీ చైర్మన్ బొంగోని ఉమేష్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, పీజీ సుదర్శన్, దంతురి రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో..

కుషాయిగూడ: మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో నిర్వహించారు. రాజీవ్‌పార్కు, కైలాసగిరిలోని రాజీవ్‌గాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సముద్రాల కృష్ణమూర్తి, పోలేపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌మల్లాపూర్‌లో..

రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు నెల్లుట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్‌గౌడ్, పొన్నాల రాజు, మూర్తి, గౌస్ పాషా, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో నివాళులర్పిస్తున్న ప్రకాష్‌రెడ్డి తదితరులు

మల్కాజిగిరి జోన్ పరిధిలో..

అల్వాల్/గౌతంనగర్: దేశానికి మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆదివారం మల్కాజిగిరి జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



మల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



గౌతంనగర్ డివిజన్ మిర్జాల్‌గూడలో డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్